తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, డిసెంబర్ 22, 2025 | సంపుటి-2 సంచిక-8 పేజీలు- 8
The Largest Readers Local Digital Daily

## యాప్ ద్వారానే యూరియా!

- మొబైల్ నెంబర్ లింక్ చేస్తే చాలు..
- బుకింగ్ చేస్తే నేరుగా ఇంటి వద్దకే..
- తప్పనున్న క్యూలైన్లో నిలబడే సమస్య
- యాప్ లోనే మీ భూమి, పంట వివరాలు నమోదు..
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

6







# కొలువుదీరనున్న పాలకవర్గాలు

- ఐదేళ్ల పదవీకాలం
- సుదీర్ఘ కాలం తరువాత కొత్త పాలకమండళ్లు..
- వీరిపైనే గ్రామస్తుల ఆశలు..
- ఎక్కడిక్కడ పేరుకుపోయిన సమస్యలు..

**నేడే కొత్త సర్పంచ్లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం**




3

దేశానికి పల్లెసీమలె పట్టు గొమ్మలు అనే నానుడి కి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు నేడు వారి వారి గ్రామ పంచాయతీ లలో పదవీ బాధ్యతలు స్వీకరించ నున్నారు. సుదీర్ఘ కాలం తర్వాత కొత్త పాలక మండళ్లు కొలువు దీరనున్నాయి. కేంద్రం విడుదల చేసే నిధు లకు డోకా లేకుండా పోతుంది. దీంతో పల్లెలు ప్రగతి బాట పట్టనున్నాయి. సర్పంచ్ లు ప్రధానంగా మౌలిక వన తుల కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. రెండేళ్లుగా సర్పంచులు లేక రాష్ట్రం లోని పల్లెల్లో సమస్యలు రాజ్య మేలుతున్నాయి. వీటిని పరిష్కరించే వారు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేశానికి పట్టు గొమ్మలైన పల్లెలను ప్రగతి పథంలో నడపాల్సిన గురుతర బాధ్యత కొత్త సర్పంచుల పై ఎంతో ఉంది ఈ రోజు కొత్తగా ఎన్నికైన సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణం లో సిరి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం. (పటాన్ చెరు, సిరి న్యూస్)

## కొత్త సర్పంచులకు సవాళ్లు?

- నేడు సర్పంచుల ప్రమాణ స్వీకారం
- గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలు
- వీధిదీపాలు పారిశుద్ధం తిష్ఠ
- రెండేళ్ల తర్వాత కొలువుదిరన్న పాలకవర్గాలు

5





# కదిలిన యంత్రాంగం

మిషన్ భగీరథ నీరు రోడ్డుపాలు సిరి కథనానికి స్పందన


- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు

మిషన్ భగీరథ నీరు రోడ్డు పాలు

హత్నూర, డిసెంబర్ 19,(సిరి న్యూస్) : ఒకవైపు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అధికారుల పర్యవేక్షణ కొరవడి వృధాగా ... నుండి కాసాల చౌరస్తా వరకు రోడ్డు కి వెళ్లే రహదారి కాసాలా గ్రామ శివారు 12 వ వార్డులో అరటిపండ్ల దుకాణాల ఇరు పక్కన ఉన్న చేపల మార్కెట్ వద్ద రోడ్డుకు ... వాహనాలకు ఇబ్బందిగా మారింది. ఒకవైపు ప్రభుత్వం నీటి కొరకు ఎంతో శ్రమిస్తూ పథకాలు ప్రవేశపెట్టిన, అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంతో వ్యవహరించడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు ...

హత్నూర మండలం దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వెళ్ళే సమీపంలో కాసాల గ్రామం 12 వ వార్డు లో రోడ్డుకు అరటి పండ్ల దుకాణాల ఇరుపక్క చాపల మార్కెట్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధా పోతుండటంతో శనివారం సిరి దిన పత్రికలో మిషన్ భగీరథ నీరు రోడ్డు పాలు అనే శీర్షిక ప్రచుత మైంది. ఈ కథనానికి స్పందించిన సంబంధిత అధికారులు మిషన్ భగీరథ సర్పాపూర్, హత్నూర సిబ్బంది బి ఆర్ సి పి ఎల్ కంపెనీ అధికారులు పరిశీలించి సిబ్బంది తో పైప్ లైన్ లీకేజ్ ని గుర్తించి మరమ్మత్తులు చేశారు..

- హత్నూర, (సిరి న్యూస్)

# .. అనే నేను గ్రామ ప్రథమ పౌరుడిగా..




- ముస్తాబు అవుతున్న పంచాయతీ భవనాలు
- ప్రమాణ స్వీకారం చేయనున్న సర్పంచులు
- ప్రత్యేక పాలన నుంచి పల్లెలకు విముక్తి

**వెల్దుర్తి, డిసెంబర్ 21,(సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాలు సోమవారం కొలువుదీరనున్నాయి. ఇన్నాళ్లు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీలకు ఇటీవల మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. వెల్దుర్తి మండలం లో 23 గ్రామ పంచాయతీలు ఉండగా వీటిలో మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన వాటికి ఎన్నికలు నిర్వహించిన విషయం విధితమే. వీటన్నిటికీ సంబంధించి సోమవారం ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 2 నెలలు తక్కువ 2 సంవత్సరాలుగా అంటే 22 నెలల తరువాత ప్రత్యేక అధికారుల నుంచి పల్లె పాలన విముక్తి కాబోతోంది. గత సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీతో సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. దీంతో ఎన్నికలు జరిగే వరకు పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనను ప్రవేశపెట్టింది. జిల్లాలో మూడు విడుతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికలు ముగియడంతో కొంగొత్త పాలనకు పంచాయతీలు ముస్తాబవుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తయినందున 18న గురువారం సాయంత్రంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి (కోడ్) ముగిసిందని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలక మండల్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఈనెల 22వ తేదీని ముహూర్తం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతో సర్పంచులు, వార్డు సభ్యుల చేత ప్రమాణం చేయించడానికి పంచాయతీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. కొత్త పంచాయతీలు కొలువుదీరిన అనంతరం మొదటి సమావేశం జరగనుంది.






# తాళంవేసిన ఇంట్లో చోరీ బంగారం నగదు అపహరణ

**కౌడిపల్లి, డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** తాళం వేసిన ఇంట్లో తాళం పాలగొట్టి ఇంట్లో ఉన్న బంగారం, నగదు గుర్తుతెలియని దుండగులు అపహరించిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ ఫాజిల్ ఇటీవల కూతురు జన్మించడంతో అత్తగారైన చిలప్ చేడ్ మండలం ఫైజాబాద్ గ్రామానికి శనివారం సాయంత్రం ఇంటికి తాళం వేసి భార్యా పిల్లలతో బయలుదేరాడు. ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉన్న విషయాన్ని పక్కింటి వారు గుర్తించి ఫాజిల్ కు ఫోన్లో సమాచారం అందించడంతో వచ్చి చూసేసరికి ఇంట్లో వస్తువులు చిందర బందరగా పడి ఉండడంతో పాటు బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు నల్లపూసలు, కమ్మలు, నెక్లెస్ మొత్తం మూడు తులాల ఆరు మాసాలు 20వేల నగదు దొంగలించబడ్డాయని గుర్తించారు సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి ఎస్ఐ మురళి సిబ్బందితో చేరుకొని దర్యాప్తు చేపట్టారు బాధితుడు షేక్ ఫాజిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం





**చేగుంట డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** చేగుంట లోని శ్రీ కార్తవీర్యా యోగాసనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ఐక్యరాజ్యసమితి యు ఎన్ లో ప్రకటించింది. ఇది ధ్యానం యొక్క మానసిక శారీరక ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి ఒత్తిడిని తగ్గించి ప్రశాంతమైన జీవితాన్ని ప్రోత్సహించడానికి జరుపుకుంటారని, ఈ రోజును భారతదేశం సహకారంతో యుఎన్ జీ ఏ తీర్మానం ద్వారా గుర్తించారుఅని అన్నారు. ఈకార్యక్రమంలో యోగ సాధకులు మనోహర్, సంతోష్ కుమార్, పెంటగౌడ్, ప్రశాంత్, చంద్రశేఖర్, పూర్ణచందర్, మహేష్, లింగమూర్తి నాంపల్లి శ్రీనివాస్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గాన్ని సన్మానించిన చత్రపతి యువసేన




**కొల్చారం, డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** కొల్చారం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కొల్చారం గ్రామానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ గా దేవనగారి శేఖర్ తోపాటు కాంగ్రెస్ నలుగురు వార్డ్ మెంబర్లు గెలవగా బి ఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది వార్డు మెంబర్లుగా గెలవడంతో ఆదివారం కొల్చారం గ్రామ పంచాయతీ లో కొల్చారం గ్రామ చత్రపతి యువసేన ఆధ్వర్యంలో సర్పంచ్ దేవన్న గారి శేఖర్ తో పాటు ఉప సర్పంచ్ కోరంపల్లి గోపి రాణి. వార్డు మెంబర్లు కృష్ణ అంజనిపుత్ర .వనమాల శ్రీధర్ రాణి. చింతల కృష్ణ లక్ష్మి షేకులు. గడ్డం యాదగిరి .ఎర్రోళ్ల శ్రీను. నేరెళ్ల సత్యనారాయణ .యాదగిరి. చింతల బాలమణి. బ్యాగరి ప్రవీణ్ . భాగేష్ .లను కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువా కప్పి స్వీట్ తినిపించి సత్కరించారు.. చత్రపతి యువసేన అధ్యక్షుడు సాయికిరణ్ రెడ్డి. ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్.ఛాత్రపతి యువసేన సభ్యులు.సాకేత్, ప్రసాద్, అఖిల్, సాయి కిరణ్. రాకేష్.నాగరాజు కాంగ్రెస్ నాయకులు . కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక బాధతో ఆత్మహత్య



**చేగుంట, డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** చేగుంట గ్రామానికి చెందిన ఏల్దాం శ్రీనివాస్ (45) గత కొన్ని రోజులుగా మానసిక వ్యాధితో బాధపడుతూ తన మానసిక స్థితి బాగా లేక తేదీ 10.12.2025 నాడు అర్ధరాత్రి సమయంలో ఇంట్లో బాత్రూం లోగల యాసిడ్ తాగడు, ఇది గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు, ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఈరోజు మరణించినాడు, ఇట్టి విషయంలో మృతిని తండ్రి ఏల్దాం బాలేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.




# కొలువుదీరనున్న పాలకవర్గాలు

## నేడే కొత్త సర్పంచుల, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

- ఐదేళ్ల పదవీకాలం
- సుదీర్ఘ కాలం తరువాత కొత్త పాలకమండళ్లు..
- వీరిపైనే గ్రామస్తుల ఆశలు..
- ఎక్కడిక్కడ పేరుకుపోయిన సమస్యలు..

**దేశానికి పల్లెసీమలె పట్టు గొమ్మలు అనే నానుడి కి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు నేడు వారి వారి గ్రామ పంచాయతీ లలో పదవీ బాధ్యతలు స్వీకరించ నున్నారు. సుదీర్ఘ కాలం తర్వాత కొత్త పాలక మండళ్లు కొలువు దీరనున్నాయి. కేంద్రం విడుదల చేసే నిధు లకు డోకా లేకుండా పోతుంది. దీంతో పల్లెలు ప్రగతి బాట పట్టనున్నాయి. సర్పంచ్ లు ప్రధానంగా మౌలిక వన తుల కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. రెండేళ్లుగా సర్పంచులు లేక రాష్ట్రం లోని పల్లెల్లో సమస్యలు రాజ్య మేలుతున్నాయి. వీటిని పరిష్కరించే వారు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేశానికి పట్టు గొమ్మలైన పల్లెలను ప్రగతి పథంలో నడపాల్సిన గురుతర బాధ్యత కొత్త సర్పంచుల పై ఎంతో ఉంది ఈ రోజు కొత్తగా ఎన్నికైన సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణం లో సిరి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం.**

(పటాన్ చెరు, సిరి న్యూస్)

### ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలి

ఉపాధి హామీ పథకం కింద గ్రామ పంచాయతీ లలో అవసరమైన మరమ్మతులు చేపట్టడ మే కాకుండా 'ఉపాధి' హామీ పథకం కింద రోడ్ల ఏర్పాటు ప్రతి పాదనలు వంటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలీ. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలి ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని అభివృద్ధి పనులు చేపట్టాలి.

**(పటాన్ చెరు, సిరి న్యూస్) :** దేశానికి పల్లెసీమలె పట్టు గొమ్మలు అనే నానుడి కి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు నేడు వారి వారి గ్రామ పంచాయతీ లలో పదవీ బాధ్యతలు స్వీకరించ నున్నారు. సుదీర్ఘ కాలం తర్వాత కొత్త పాలక మండళ్లు కొలువు దీరనున్నాయి. కేంద్రం విడుదల చేసే నిధు లకు డోకా లేకుండా పోతుంది. దీంతో పల్లెలు ప్రగతి బాట పట్టనున్నాయి. ఇప్పటి వరకు నెల కొన్న స్తబ్దత వీడనున్నది. మూడు విడతల్లో గెలుపొందిన సర్పంచ్లు అందరికీ ఇప్పటికే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. నూతన సర్పంచ్ లు, వార్డు సభ్యుల మొదటి సమావేశం తేదీగా 22 ను ప్రకటిస్తూ పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ జి.సృజన ఇప్పటికే నోఫికేషన్ జారీ చేశారు. ఈ సమావేశం తేదీ నుంచి వీరి పదవీ కాలం మొదలై ఐదేళ్ల పాటు కొనసాగుతుంది. మూడు విడతల్లో గెలుపొందిన సర్పంచ్ లు అందరికీ ఒకే తేదీని ప్రకటించింది. వివిధ కారణాల వల్ల ఎన్నికలు జరగని పంచాయతీ లకు సంబంధించి విడిగా మరో తేదీని ప్రకటించి కేటాయించనుంది.

గ్రామానికి ప్రథమ పౌరుడి గా గుర్తింపు తెచ్చిన ఈ పదవి ని వారి అయిదు ఏళ్ల పదవీ కాలంలో ప్రజల కు సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటే మరొక సారి ప్రజలే వారికి పట్టం కడతారని చెప్పవచ్చు. ప్రధానంగా గ్రామాల్లో వైద్యం, విద్య కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యంగా ఉండాలంటే బాటు పరిశుభ్రత తో పాటు మురుగు కాల్వలు నిర్వహణ సజావుగా సాగాలి. వీధుల్లో చెత్త లేకుండా నిరంతరం చర్యలు తీసుకోవాలి. గ్రామ పాఠశాల ను సందర్శించి అవసరమైన మౌలిక వసతులు కల్పించే దిశగా కృషి చేయాలి. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై పూర్తి స్థాయిలో తనిఖీ చేస్తూ ఉండాలి. ఇందు కోసం అవసరం ఆయన సౌకర్యాలు కల్పించాలి.

**సర్పంచ్ ల ప్రధాన బాధ్యతలు**

గ్రామం లోని ప్రజలకు సురక్షిత నీరు అందించడం పంచాయతీ ప్రధాన కర్తవ్యం. అనేక వ్యాధులకు కలుషిత నీరే ప్రధాన కారణంగా ఉంటుంది. ప్రతి గడపకు సురక్షితమైన నీరందించేలా కృషి చేయాలి. మిషన్ భగీరథ ట్యాంకుల శుభ్రం, పైపు లైన్ ల లికేజీ వంటి సమస్యలను ఎప్పటి కప్పుడు పరి ష్కరించాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. అందుకు చేత్త నిర్వహణతో పాటు డ్రైనేజీల్లో మురుగు సజావుగా సాగేలా చూడాలి. గ్రామాల్లో అందరికీ ఏదో ఓ రకంగా ఉపాధి లభించేలా ప్రయత్నించాలి. ఇందు కోసం ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలి. విద్యపై ప్రత్యేక శ్రద్ద కన బరుస్తూ పాఠశాల లను తనిఖీ చేయాలి. పాఠశాలల్లో మౌలిక వస తుల కల్పన చేయాలి. పల్లెల్లోనే విద్యార్థులకు శారీ రక శ్రమకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలి. గ్రామంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉం డేలా చూడాలి. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు, ప్రజలకు ప్రాథమిక వైద్యం అందే ఏర్పాట్లు చేయాలి. ప్రతీ నెల గ్రామ పంచాయతీ సమావేశం, రెండు నెల లకోసారి తప్ప నిసరిగా గ్రామసభ నిర్వహించాలి. ప్రజా సమ స్యలు అందులో విస్తృతంగా చర్చించాలి కొత్తగా ఏర్పడిన పంచాయతీల్లో తొలి పాలక మండళ్లు ఏర్పడనున్న నేపథ్యంలో సందడి నెలకొంది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లకు త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. అభివృద్ధిపై గ్రామాల్లో కొత్త పాలక వర్గాల రాక తో సందడి నెలకొంది. ప్రజల్లో కూడా తమ సమస్యలు తీరుతాయనే విశ్వాసం కన్పిస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంగా స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగిస్తూ వచ్చిన నేపథ్యంలో కొత్త పాలక మండళ్ల పై ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. పల్లెలు కూడా అభివృద్ధి పథంలో పయ నించే ఆవకాశం ఉందని అధికారులు పేర్కొంటు న్నారు. ఇప్పటికే ఈ దిశగా సర్కారు ప్రణాళికలు సిద్ధం చేసింది. గ్రామాలకు పెద్ద ఎత్తున నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయి.

### ఇంటింటికి స్వచ్ఛ మైన తాగు నీరు అందించాలి

ప్రతీ ఇంటికి తాగు నీరు అందించాలి. ట్యాంకు లు క్రమం తప్పడం శుభ్రం చేయిస్తూ పైపు లైన్ లను లీకేజీ లేకుండా చూసుకోవాలి.

### అంటువ్యాధుల ప్రభల కుండా ముందస్తు చర్యలు

స్థానికంగా ప్రాథమిక వైద్యుల అంటు వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

### సమావేశాలు

పంచాయతీలు ప్రతి నెలా నెలా వార్డు సభ్యుల తో సమావేశం నిర్వహించాలి. రెండు, మూడు నెలల కు ఒకసారి గ్రామసభ నిర్వహించి ప్రజా సమ స్యలపై చర్చించి, వీధి దీపాలు అమర్చి నిరంత రాయం వెలిగేలా కూడాచూసుకోవాలి



# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా



• నాగ్సాన్ పల్లి నూతన సర్పంచ్ రవికుమార్

**సదాశివపేట. డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** ఆదివారం నాగ్సాన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైనటువంటి కాశిపురం రవికుమార్ కురుమ ఏర్పాటు చేసినటువంటి కృతజ్ఞత సభ కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ నేను రుణపడి ఉంటానని ఎందుకంటే నన్ను ఈ గ్రామంలో అత్యధిక మెజార్టీతో గెలిపించినటువంటి ఈ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామా ప్రజల సంక్షేమం కోసం పాటు పడతానని తెలియజేస్తూ గ్రామ ప్రజలందరికీ కూడా కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రశాంత్ వార్డు సభ్యులు రవి, లతా, సుమిత్ర, మంగమ్మ, నర్సిములు, సుధా, నర్సిములు, ముందుగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విచ్చేసి ఈ యొక్క నూతన పలకవర్గాన్ని సన్మానించారు. అనంతరం జిల్లా కురుమ సంఘం పెద్దలు బూరుగడ్డ నగేష్ కురుమ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. వివిధ గ్రామాల నూతన సర్పంచులు, నూతన వార్డు మెంబర్లు మిత్రులు బంధువులు కురుమ కులస్తులు గ్రామ ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# గీతంను సందర్శించిన ట్రిపుల్ ఐడీ హైదరాబాద్ మేనేజింగ్ కమిటీ

**పటాన్ చెరు, డిసెంబర్ 21, (సిరి న్యూస్) :** ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ), హైదరాబాదు ప్రాంతీయ చాప్టర్ మేనేజింగ్ కమిటీ సభ్యులు అధికారక సందర్శనలో భాగంగా, హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను ఇటీవల సందర్శించారు. సందర్శనలో భాగంగా, ఆర్కిటెక్చర్ స్కూల్ విద్యా వ్యవస్థ, అక్కడి స్థితిగతులు, కీలకమైన మౌలిక సదుపాయాలను కమిటీ సమీక్షించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ వర్క్ ఎగ్జిబిషన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, కమిటీ సభ్యులు అక్కడున్న విద్యార్థులతో నేరుగా సంభాషించారు. ఆవిష్కరణ, డిజైన్ సున్నితత్వం, విద్యాపరమైన కఠోరతను ప్రతిబింబించే విద్యా ప్రాజెక్టుల ప్రత్యేక ప్రదర్శనను కూడా కమిటీ సభ్యులు వీక్షించారు. ట్రిపుల్ ఐడీ ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఆర్. బందన్ కుమార్ మిశ్రా ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ విద్యలో రాణించడానికి సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించడంతో పాటు ట్రిపుల్ ఐడీ హైదరాబాదు చాప్టర్ సహకారం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అర్థవంతమైన విద్య, వృత్తిపరమైన సహకారాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్శనను అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నిగ్ధ రాయ్ సమన్వయం చేశారు.



## ఉజ్వల టాలెంట్ టెస్ట్ కు భారీగా హాజరైన విద్యార్థులు

**సదాశివపేట. డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు 1048 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ టాలెంట్ టెస్ట్ కు సదాశివపేట్, మోమినిపేట్ , మునిపల్లి, కొండాపూర్ మరియు మర్పల్లి మండలలోని సుమారుగా 52 స్కూళ్లకు చెందిన విద్యార్థులు హాజరై ఈ పరీక్షను వ్రాయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించిన కళాశాల సిబ్బందికి , ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ , గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్లకు వారి సిబ్బందికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోల వెంకటేశం డైరెక్టర్లు ముద్ద నాగనాథ్ .రఘు వర్ధన్ రెడ్డి అమరేందర్ రెడ్డి ,కళాశాల ఉపాధ్యాయులు సునీత ,స్వాతి, నరేష్, జీవిత ,గంగయ్య, వరలక్ష్మి, లావణ్య ,ప్రియాంక,సంగమేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నర్సింలు, నవాబ్, సమీర్, రాజు మరియు మమత పాల్గొన్నారు.



# జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు , డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** పట్టణ పరిధి లోని ఆల్విన్ కాలనీ లో ఉన్న బండల మల్లన్న జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం ఆలయ ప్రాంగణం లో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. జనవరి 3, 4 తేదీలలో ఈ జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు ఎం ఎల్ ఏ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ జాతరలు సంస్కృతి

# సంప్రదాయాలకు ప్రతీకలు

• ముత్తంగి మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** తెలంగాణ ప్రాంతంలో నిర్వహించే జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించిన మల్లన్న స్వామి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సందీప్, రామకృష్ణ, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.






# కొత్త సర్పంచులకు సవాళ్లు?

- నేడు సర్పంచుల ప్రమాణ స్వీకారం
- గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలు
- వీధిదీపాలు పారిశుద్ధ్యం తిష్ఠ
- రెండేళ్ల తర్వాత కొలువుదినన్న పాలకవర్గాలు

**టేక్మాల్ డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** టేక్మాల్ నూతన సర్పంచులు వార్డు సభ్యులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఒకవైపు పాలకవర్గాలు మరోవైపు ఎదురులేక రెండేళ్లుగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామపంచాయతీలు కొత్త పాలకవర్గాలకు సమస్యలు సవాలు విసురుతున్నాయి. మెజార్టీ గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు మురికి కాలువలు వంటి అభివృద్ధి పనులకు నోచుకోకపోవడంతో పాటు పల్లె ప్రగతి వనాలు డంపింగ్ యార్డుల నిర్వాహన గ్రామపంచాయతీలో కార్యాలయాలకు వీధి దీపాల బిల్లులు పేరుకుపోయాయి వీటికి తోడు. గ్రామంలో సరఫరా మోటార్ల సైతం తరచూ రిపేర్లు వస్తున్నాయి దీనికి తోడు చెత్తను తరలించి ట్రాక్టర్ నిర్వాహన ఖర్చులు ఆర్థికంగా పెను భారంగా మారాయి పాలకవర్గాలు పంచాయతీలను ఎలా ప్రగతి పథంలో తీసుకెళ్లాల తీసుకెళ్లాయనేది. ఇప్పుడు సర్వత్ర ఆసక్తి నెలకొంది.

### రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీ పాలక వర్గాలు కొలువు

రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీ పాలకవర్గాలు కొలువు తీరబోతున్నాయి. 2019లో పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు ఆయా పాలకవర్గల పదవి కాలం 2024 జనవరిలో ముగిసింది అప్పటినుంచి ఇప్పటివరకు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతూ వచ్చాయి పాలకవర్గాలు లేకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నుంచి పంచాయతీలకు2024-2025.26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రంలోని 12 723 గ్రామ పంచాయతీలకు రూ 6000 కోట్ల పైగా నిధులు పెండింగ్లోనే ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలకు బకాయి పడ్డాయి. దీనికి తోడు పాలక వర్గాలు లేకపోవడంతో మేజర్ గ్రామపంచాయతీలో అస్తి పనులు కూడా ఆశించిన స్థాయిలో వసూలు కాలేదు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది పంచాయతీ కార్యదర్శులు చిన్నచిన్న అవసరాలకు అప్పులు చేయాల్సి వచ్చింది. చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో పంచాయతీల్లో పనిచేయడం లేదు డిజిల్ సహా చిన్నచిన్న రిపేర్లు చేయించేందుకు సైతం నిధులు లేకపోవడంతో మూలనపడ్డాయి షెడ్లకు చేరిన ట్రాక్టర్లు మళ్ళీ విధుల్లో పరుగులు తీయాలన్నా.. వీరికి పోయినా చెత్తను ఎత్తిపోయాలన్నా వేళల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు గ్రామాలలో మరో సమస్యలు కూడా తీవ్రంగా వెంటాడుతుంది. కుక్కలు కోతులతో చాలా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన వారు వీధి సుంకాలను కోతులను తరిమేస్తామని హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. వాటిని సైతం ఇతర ప్రాంతాలకు తరలించాలంటే వేళల్లో ఖర్చు అవుతుంది కొన్ని గ్రామాల పాలకవర్గాలకు ఇది సవాలుగా మారనుంది. వీటికి తోడుపల్లి ప్రగతి ప్రకృతి వనాలు నిర్వహణ భారంగా మారే అవకాశం ఉంది. ఇప్పటివరకు పాలకవర్గాలు లేకపోవడంతో తల్లి ప్రకృతి వనాలు పర్యవేక్షణ కరువైంది. 15వ ఆర్థిక సంఘం నిధులపైనే పంచాయతీ పాలకవర్గాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. ఈనెల 22న నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. అయితే ఈ పాలకవర్గాన్ని ఆర్థిక సంఘం నిధుల పైనే ఆశలు పెట్టుకున్నాయి. ఆ నిధులు మంజూరు అయితే తప్ప గ్రామాలను ప్రగతి పథంలో పరుగులు పెట్టే అవకాశం ఉంది. లేకుంటే కొత్త పాలకవర్గాలకు ప్రజల నుంచి ఒత్తిడి తప్పదు అయితే సమస్యలన్నిటిని ఎదుర్కొని ఎలా ముందుకు పాలకవర్గాలు ఉంటాయనేది ఇప్పుడు సర్వత్ర చర్చనీయం అయ్యాయి.

## తెలంగాణలోనే కాలకల్‌లో చరిత్ర సృష్టించిన కాంగ్రెస్

**మనోహరాబాద్, డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** కాళ్లకల్ అంటేనే కాంగ్రెస్ కు పుట్టినిల్లు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కాళ్లకల్ గ్రామంలో చరిత్ర సృష్టించింది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయతీ కాళ్లకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన మద్దూరి నవ్య నాగరాజు గౌడ్ 11 28 ఓట్ల మెజారిటీతో గెలుపొంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ గ్రామంలో 4,800 ఓట్లు ఉండగా సర్పంచ్ ఎన్నికలలో 4047 ఓట్లు పోలయ్యాయి. ఇందులో నవ్య నాగరాజు గౌడ్ కు 2073 ఓట్లు పోలై 1128 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఎక్కడా కూడా ఇన్ని ఓట్లు పోలై గెలుపొందిన సర్పంచులు లేరు. కేవలం కాళ్లకల్ లోనే ఇంత భారీ మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించారు. మొదటినుండి కాళ్లకల్ అంటేనే కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు.



వరుసగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఎంత పోటీ ఉన్నా కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రమే స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. కానీ ఈ ఎన్నికలలో ఇంత భారీ మెజార్టీతో గెలుపొందడం మామూలు విషయం కాదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు, కరుడుగట్టిన కార్యకర్తల కృషి ఫలితమే ఈ మెజార్టీ వచ్చిందని పలువురు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రజలు నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన సర్పంచ్ రానున్న ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి వైపు దృష్టి సారించి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## నూతన సర్పంచ్‌లను అభినందించిన ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ డిసెంబర్ 21( సిరి న్యూస్) :** మండల పరిధిలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సర్పంచులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ ఆభివృద్దే ప్రధాన లక్ష్యంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సర్పంచులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.



# యాప్ ద్వారానే యూరియా

**చేగుంట డిసెంబర్ 21 (సిరి న్యూస్):** యూరియా కోసం ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల చుట్టూ రైతన్నలు క్యూల్లో నిలబడి ఎదుర్కొంటున్న ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలకాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతులు తమ ఇంటి నుంచే యాపను ధ్వారా యూరియా రైతులు పొందవచ్చు. యాప్ ధ్వారా రైతులకు సమయం, శ్రమ రెండు ఆదా కానున్నాయని అధికారులు వివరిస్తున్నారు. యాప్ ద్వారా ఏవిధంగా నమోదు చేస్తారు అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.యూరియాను బుక్ చేసుకునేవిధంగా ఓ ప్రత్యేక మొబైల్ నెంబరును నమోదు చేయగానే లింక్ అయిన ఫోన్ నెంబర్కు ఓ ఓటీపీ(వన్ టైమ్ పాస్వ్ర్) వస్తోంది. ఆ ఓటీపీని నమోదు చేసిన వెంటనే రైతుకు చెందిన భూమి విస్తీర్ణం, సాగు చేసిన పంటకు అవసరమైనటువంటి యూరియా పరిమాణంలో బుకింగ్ ఆధారంగా అధీకృత రిటైలర్లు లేదా సహకార సంఘాల ద్వారా యూరియాను కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. బుకింగ్ చేసుకున్న యూరియా కేవలం 48 గంటలురెండు రోజులు) మాత్రమే ఉంటుంది. ఈ గడువు తేదీలోగా యూరియా తీసుకోనట్లయితే అది తిరిగి స్టాక్లోకి వెళ్తుంది. ఇంటి నుంచే యూరియా బుకింగ్ రైతులకు అవసరమైన యూరియా అందించడమే లక్ష్యం

**నమోదు ఇలా :** సంబంధిత యాప్లో రైతు పట్టాదార్ పాస్పుస్తకం రైతులకు అవసరమైన యూరియా అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సరికొత్త విధానాన్ని అమలు చేస్తోంది. ప్రతి ఒక్క రైతూ నిరంతర పర్యవేక్షణ అనేది సాధ్యమవుతుంది. యూరియా అక్రమ రవాణా(పక్కదారి పట్టడం), దారి మళ్లింపులకు సమర్ధంగా అడ్డుకట్ట వేసేందుకు అవకాశం ఉంటుందిఅన్నారు..



**మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్**

గత వానాకాలంలో రైతులకు యూరియా సరిపడా లభ్యం కాకపోవడంతో పలుచోట్ల ఆందోళనలు జరిగాయి. ఈ నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు సరిపడా యూరియా లభించే విధంగా కొత్తగా బుకింగ్ విధానం తీసుకొచ్చింది. వ్యవసాయాధికారులతో డీలర్లకు ఈ యాప్ పై అవగాహన కల్పించారు,. ప్రస్తుతం పత్తి పంటలను సాగు చేసిన అన్నదాతలు దాన్ని విక్రయించుకునేందుకు కపాస్ కిసాన్ యాప్లో స్లాట్ బుక్ చేసుకున్నట్లుగానే ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకొని యూరియాను ముందస్తుగా ఆ యాప్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

**విడతల వారీగా :** రైతులకు యూరియాను ఒకేసారి కాకుండా పలు విడతల వారీగా సరఫరా చేయనున్నారు. ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు రెండు విడతల్లో ఐదు నుంచి 20 ఎకరాల భూమి ఉన్నరైతన్నలకు మూడు విడతల్లో, 20 ఎకరాలకు మించిన భూమి ఉన్న రైతులు నాలుగు విడతల్లో యూరియాను బుక్ చేసుకొని తీసుకెళ్లాల్సి ఉంటుంది.

# నల్లపోచమ్మను దర్శించుకున్న భక్తులు





**కౌడిపల్లి, డిసెంబర్ 21 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సకల సౌకర్యాలను కల్పించారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు






# నేడే గ్రామపంచాయతీ ప్రమాణస్వీకారం

- **డాకూరు బీఆర్ఎస్ సర్పంచ్ ప్రభు గారివ సంత్ రెడ్డి**
- **గ్రామ ప్రజలందరూ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానితులే**

**అందోల్ డిసెంబర్ 21 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం అందోల్ మండలంలోని ఉన్న డాకురు గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ ప్రభు గారి వసంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు అందరూ పాల్గొనాలని కోరుతూ గ్రామ అభివృద్ధి మన లక్ష్యంగా పని చేయాల్సిన బాధ్యత మాపై గ్రామ ప్రజలు ఉంచినందుకు వారికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచినీటి సమస్య నుండి మొదలు పెడితే గ్రామ నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా మన గ్రామ పంచాయతీ సర్పంచిగా వార్డ్ మెంబర్ గా ఉన్న మేము ఖచ్చితంగా ఏ సమస్య తలెత్తకుండా ప్రజలకు ఏ ఇబ్బందులు రాకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో ముందుకు తీసుకోవడం మాకు లక్ష్యంగా పనిచేస్తామని నమ్మకంతో ప్రజలకు ఎన్నికల ఇచ్చిన హామీలే కాకుండా ప్రత్యక్షంగా అనేక కార్యక్రమాలు చేపడతాం గ్రామ అభివృద్ధి ముందుకు తీసుకుపోతాం దీనిలో తగ్గకుండా ప్రజా సమస్యలే పరిష్కారానికి అంతిమ లక్ష్యంగా గ్రామ అభివృద్ధి దిశగా తీసుకుపోవడమే మా యొక్క లక్ష్యంగా పెట్టుకున్నా ఎజెండా అని ప్రభు గారి వసంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి గ్రామ ప్రజలందరూ తప్పకుండా వచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు.

## నేడే గ్రామపంచాయతీ ప్రమాణస్వీకారం

- **పెద్దరెడ్డి పేట సర్పంచ్ కుమ్మరి అనసూజ లింగంలో**
- **గ్రామ ప్రజల్లందరూ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానితులే**


**పుల్కల్ డిసెంబర్ 21 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలంలోని ఉన్న పెద్ద రెడ్డిపేట గ్రామ సర్పంచ్ గా కుమ్మరి అనసూయ లింగం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు అందరూ పాల్గొనాలని కోరుతూ గ్రామ అభివృద్ధి మన లక్ష్యంగా పని చేయాల్సిన బాధ్యత మాపై గ్రామ ప్రజలు ఉంచినందుకు వారికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచినీటి సమస్య నుండి మొదలు పెడితే గ్రామ నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా మన గ్రామ పంచాయతీ సర్పంచిగా వార్డ్ మెంబర్ గా ఉన్న మేము ఖచ్చితంగా ఏ సమస్య తలెత్తకుండా ప్రజ లకు ఏ ఇబ్బందులు రాకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో ముందుకు తీసుకోవడం మాకు లక్ష్యంగా పనిచేస్తామని నమ్మకంతో ప్రజలకు ఎన్నికల ఇచ్చిన హామీలే కాకుండా ప్రత్యక్షంగా అనేక కార్యక్రమాలు చేపడతాం గ్రామ అభివృద్ధి ముందుకు తీసుకుపోతాం దీనిలో తగ్గకుండా ప్రజా సమస్యలే పరిష్కారానికి అంతిమ లక్ష్యంగా గ్రామ అభివృద్ధి దిశగా తీసుకుపోవడమే మా యొక్క లక్ష్యంగా పెట్టుకున్నా ఎజెండా అని కుమ్మరి అనసూయ లింగం అన్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి గ్రామ ప్రజలందరూ తప్పకుండా వచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు.



# నేడే ప్రమాణ స్వీకారం

- **గ్రామ ప్రజలందరూ ఈ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానితులే**
- **ప్రమాణ స్వీకారం కు ముందే మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులు తీసుకున్న**
- **సంగుపేట సర్పంచ్ రామచంద్ర రెడ్డి**

**అందోల్ డిసెంబర్ 21 (సిరిన్యూస్) :** అందోల్ మండల్ సంగుపేట గ్రామంలో నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం పదవి బాధ్యతలు చేపడుతున్న రామచంద్ర రెడ్డి. పల్లె ప్రగతి పై ప్రజలు ఈనెల 22న అంటే పంచాయతీ పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేసున్నాయి. సుదీర్ఘ కాలం తర్వాత కొత్త పాలక మండలి కొలువు దీనలున్నాయి. కేంద్రం విడుదల చేసి నిధులకు డోకా లేకుండా పోతుందని దీంతో పల్లెలు ప్రగతి బాట పట్టనున్నాయి. ఇప్పటివరకు నెలకొన్న మూడు విడతల్లో గెలుపొందిన సర్పంచులు అందరికీ ఇప్పటికే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. నూతన సర్పంచ్ వార్డు సభ్యులు మొదటి సమావేశం తేదీగా 22ను ప్రకటిస్తూ పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ జి. సృజన ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సమావేశం తేదీ నుంచి వీరి పదవి కాలం మొదలై ఐదేళ్లపాటు కొనసాగుతుందని మూడు విడతల్లో గెలుపొందిన సర్పంచులు అందరికీ ఒక తేదీని ప్రకటించింది. వివిధ కారణాల వల్ల ఎన్నికలు జరగని పంచాయతీలకు సంబంధించి విడిగా మరో తేదీని ప్రకటించి కేటాయించినది. సర్పంచుల ప్రధాన బాధ్యతలు గ్రామంలోని ప్రజలకు సురక్షిత నీరు అందించడం పంచాయతీ ప్రధాన కర్తవ్యం అనేక వ్యాధులకు కలుషిత నీరే ప్రాధాన్య కారణంగా ఉంటుంది. ప్రతి గడపకు సురక్షితమైన నీరా అందించేలా కృషి చేయాలని మిషన్ భగీరథ ట్యాంకులు శుభ్రం పైపులైన్ల లీకేజీ వంటి సమస్యలు ఎప్పటికీ అప్పుడు మరి పరిష్కరిస్తామని నూతన సర్పంచ్ రామచంద్రా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు అందరు పాల్గొని ఈ ప్రమాణ స్వీకారం లో పాల్గొనాలని ఆయన కొనియాడారు.





Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.